# నిర్గమ కాండము 22వ అధ్యాయము

## ఆస్తులకు సంబంధించి

1 ఒకడు ఎద్దునైనను గొఱ్ఱెనైనను దొంగిలించి దాని అమ్మినను నాలుగు చంపినను ఆ యెద్దుకు ప్రతిగా అయిదు ఎద్దులను ఆ గొఱ్ఱెకు
ప్రతిగాగొఱ్ఱెలను ఇయ్య వలెను. 2 దొంగ కన్నము వేయుచుండగా వాడు దొరికి చచ్చునట్లు కొట్టబడిన యెడల అందువలన
రక్తాపరాధముండదు. 3 సూర్యుడు ఉదయించిన తరువాతవాని కొట్టిన యెడల వానికి రక్తాపరాధముండును; వాడు సరిగా సొమ్ము
మరల చెల్లింపవలెను. వానికేమియు లేకపోయిన యెడల వాడు దొంగతనము చేసినందున అమ్మబడవలెను. 4 వాడు దొంగిలినది
ఎద్దయినను గాడిదయైనను గొఱ్ఱెయైనను సరే అది ప్రాణముతో వానియొద్ద దొరికినయెడల రెండంతలు చెల్లింపవలెను. 5 ఒకడు
చేనునైనను ద్రాక్షతోటనైనను మేపుటకు తన పశువును విడిపించగా ఆ పశువు వేరొకని చేను మేసిన యెడల అతడు తన చేలలోని
మంచిదియు ద్రాక్ష తోటలోని మంచిదియు దానికి ప్రతిగా నియ్యవలెను. 6 అగ్ని రగిలి ముండ్ల కంపలు అంటుకొనుటవలన పంట
కుప్పయైనను పంటపైరైనను చేనైనను కాలిపోయిన యెడల అగ్నినంటించినవాడు ఆ నష్టమును అచ్చుకొనవలెను. 7 ఒకడు సొమ్మయినను
సామానైనను జాగ్రత్త పెట్టుటకు తన పొరుగువానికి అప్పగించినప్పుడు అది ఆ మనుష్యుని యింట నుండి దొంగిలింపబడి ఆ దొంగ
దొరికినయెడల వాడు దానికి రెండంతలు అచ్చుకొనవలెను; 8 ఆ దొంగ దొరకని యెడల ఆ ఇంటి యజమానుడు తన పొరుగువాని
పదార్థములను తీసికొనెనో లేదే పరిష్కారమగుటకై దేవునియొద్దకు రావలెను. 9 ప్రతివిధమైన ద్రోహమును గూర్చి, అనగా ఎద్దునుగూర్చి
గాడిదనుగూర్చి గొఱ్ఱెను గూర్చి బట్టనుగూర్చి పోయినదాని నొకడు చూచి యిది నాదని చెప్పిన దానిగూర్చి ఆ యిద్దరి వ్యాజ్యెము దేవుని
యొద్దకు తేబడవలెను. దేవుడు ఎవనిమీద నేరము స్థాపించునో వాడు తన పొరుగువానికి రెండంతలు అచ్చుకొనవలెను. 10 ఒకడు
గాడిదనైనను ఎద్దునైనను గొఱ్ఱెనైనను మరి ఏ జంతువునైనను కాపాడుటకు తన పొరుగువానికి అప్పగించినమీదట, అది చచ్చినను
హాని పొందినను, ఎవడును చూడకుండగా తోలుకొని పోబడినను, 11 వాడు తన పొరుగువాని సొమ్మును తీసికొనలేదనుటకు
యెహోవా ప్రమాణము వారిద్దరిమధ్య నుండవలెను. సొత్తుధారుడు ఆ ప్రమాణమును అంగీకరింపవలెను; ఆ నష్టమును అచ్చుకొనక్కర
లేదు. 12 అది నిజముగా వానియొద్దనుండి దొంగిలబడిన యెడల సొత్తుదారునికి ఆ నష్టమును అచ్చుకొనవలెను. 13 అది నిజముగా
చీల్చబడినయెడల వాడు సాక్ష్యము కొరకు దాని తేవలెను; చీల్చబడినదాని నష్టమును అచ్చుకొన నక్కరలేదు. 14 ఒకడు తన పొరుగువాని
యొద్ద దేనినైనను బదులు దీసి కొనిపోగా దాని యజమానుడు దానియొద్ద లేనప్పుడు, అది హాని పొందినను చచ్చినను దాని నష్టమును
అచ్చుకొనవలెను. 15 దాని యజమానుడు దానితో నుండిన యెడల దాని నష్టమును అచ్చుకొననక్కరలేదు. అది అద్దెదైన యెడల అది
దాని అద్దెకు వచ్చెను.

## సామాజిక జీవనానికి సంబంధించి

16 ఒకడు ప్రధానము చేయబడని ఒక కన్యకను మరులుకొల్చి ఆమెతో శయనించిన యెడల ఆమె నిమిత్తము ఓలి ఇచ్చి ఆమెను
పెండ్లిచేసికొనవలెను. 17 ఆమె తండ్రి ఆమెను వానికి ఇయ్యనొల్లని యెడలవాడు కన్యకల ఓలి చొప్పున సొమ్ము చెల్లింపవలెను.
18 శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు. 19 మృగసంయోగము చేయు ప్రతివాడు నిశ్చయముగా మరణశిక్ష నొందవలెను.
20 యెహోవాకు మాత్రమే గాక వేరొక దేవునికి బలి అర్పించువాడు శాపగ్రస్తుడు. 21 పరదేశిని విసికింపవద్దు, బాధింపవద్దు; మీరు
ఐగుప్తు దేశములో పరదేశులై యుంటిరి గదా. 22 విధవరాలినైనను దిక్కులేని పిల్లనైనను బాధపెట్టకూడదు. 23 వారు నీచేత ఏవిధ
ముగానైనను బాధనొంది నాకు మొఱపెట్టిన యెడల నేను నిశ్చయముగా వారి మొఱను విందును. 24 నా కోపాగ్ని రవులుకొని మిమ్మును
కత్తిచేత చంపించెదను, మీ భార్యలు విధవరాండ్రగుదురు, మీ పిల్లలు దిక్కులేనివారగుదురు. 25 నా ప్రజలలో నీయొద్దనుండి ఒక
బీదవానికి సొమ్ము అప్పిచ్చిన యెడల వడ్డికిచ్చువానివలె వానియెడల జరిగింప కూడదు, వానికి వడ్డి కట్టకూడదు. 26 నీవు ఎప్పుడైనను
నీ పొరుగువాని వస్త్రమును కుదువగా తీసికొనిన యెడల సూర్యుడు అస్తమించువేళకు అది వానికి మరల అప్పగించుము 27 వాడు కప్పు
కొనునది అదే. అది వాని దేహమునకు వస్త్రము; వాడు మరి ఏమి కప్పుకొని పండుకొనును; నేను దయగలవాడును, వాడు నాకు
మొఱపెట్టిన యెడల నేను విందును. 28 నీవు దేవుని నిందింపగూడదు, నీ ప్రజలలోని అధి కారిని శపింపకూడదు. 29 నీ మొదటి
సస్యద్రవ్యములను అర్పింప తడవు చేయకూడదు. నీ కుమారులలో జ్యేష్ఠుని నాకు అర్పింపవలెను. 30 అట్లే నీ యెద్దులను నీ గొఱ్ఱెలను
అర్పింపవలెను. ఏడు దినములు అది దాని తల్లియొద్ద ఉండవలెను. ఎనిమిదవ దినమున దానిని నాకియ్యవలెను. 31 మీరు నాకు
ప్రతిష్ఠింపబడినవారు గనుక పొలములో చీల్చబడిన మాంసమును తినక కుక్కలకు దాని పారవేయవలెను.

**Exodus 22;** ***Judicial laws.*** 22:1 If a man shall steal an ox, or a sheep, and kill it, or sell it; he shall restore five oxen

for an ox, and four sheep for a sheep. 22:2 If a thief be found breaking up, and be smitten that he die, *there shall* no blood *be shed* for him. 22:3 If the sun be risen upon him, *there shall be* blood *shed* for him; *for* he should make full restitution; if he have nothing, then he shall be sold for his theft. 22:4 If the theft be certainly found in his hand alive, whether it be ox, or ass, or sheep; he shall restore double. 22:5 If a man shall cause a field or vineyard to be eaten, and shall put in his beast, and shall feed in another man's field; of the best of his own field, and of the best of his own vineyard, shall he make restitution. 22:6 If fire break out, and catch in thorns, so that the stacks of corn, or the standing corn, or the field, be consumed *therewith;* he that kindled the fire shall surely make restitution. 22:7 If a man shall deliver unto his neighbour money or stuff to keep, and it be stolen out of the man's house; if the thief be found, let him pay double. 22:8 If the thief be not found, then the master of the house shall be brought unto the judges, *to see* whether he have put his hand unto his neighbour's goods. 22:9 For all manner of trespass, *whether it be* for ox, for ass, for sheep, for raiment, *or* for any manner of lost thing, which *another* challengeth to be his, the cause of both parties shall come before the judges; *and* whom the judges shall condemn, he shall pay double unto his neighbour. 22:10 If a man deliver unto his neighbour an ass, or an ox, or a sheep, or any beast, to keep; and it die, or be hurt, or driven away, no man seeing *it:* 22:11 *Then* shall an oath of the LORD be between them both, that he hath not put his hand unto his neighbour's goods; and the owner of it shall accept *thereof,* and he shall not make *it* good. 22:12 And if it be stolen from him, he shall make restitution unto the owner thereof. 22:13 If it be torn in pieces, *then* let him bring it *for* witness, *and* he shall not make good that which was torn. 22:14 And if a man borrow *ought* of his neighbour, and it be hurt, or die, the owner thereof *being* not with it, he shall surely make *it* good. 22:15 *But* if the owner thereof *be* with it, he shall not make *it* good: if it *be* an hired *thing,* it came for his hire. 22:16 And if a man entice a maid that is not betrothed, and lie with her, he shall surely endow her to be his wife. 22:17 If her father utterly refuse to give her unto him, he shall pay money according to the dowry of virgins. 22:18 Thou shalt not suffer a witch to live. 22:19 Whosoever lieth with a beast shall surely be put to death. 22:20 He that sacrificeth unto *any* god, save unto the LORD only, he shall be utterly destroyed. 22:21 Thou shalt neither vex a stranger, nor oppress him: for ye were strangers in the land of Egypt. 22:22 Ye shall not afflict any widow, or fatherless child. 22:23 If thou afflict them in any wise, and they cry at all unto me, I will surely hear their cry; 22:24 And my wrath shall wax hot, and I will kill you with the sword; and your wives shall be widows, and your children fatherless. 22:25 If thou lend money to *any of* my people *that is* poor by thee, thou shalt not be to him as an usurer, neither shalt thou lay upon him usury. 22:26 If thou at all take thy neighbour's raiment to pledge, thou shalt deliver it unto him by that the sun goeth down: 22:27 For that *is* his covering only, it *is* his raiment for his skin: wherein shall he sleep? and it shall come to pass, when he crieth unto me, that I will hear; for I *am* gracious. 22:28 Thou shalt not revile the gods, nor curse the ruler of thy people. 22:29 Thou shalt not delay *to offer* the first of thy ripe fruits, and of thy liquors: the firstborn of thy sons shalt thou give unto me. 22:30 Likewise shalt thou do with thine oxen, *and* with thy sheep: seven days it shall be with his dam; on the eighth day thou shalt give it me. 22:31 And ye shall be holy men unto me: neither shall ye eat *any* flesh *that is* torn of beasts in the field; ye shall cast it to the dogs.